SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 30 సెప్టెంబర్ 2022



పార్టీకి అండగా మన వంతు బాధ్యతగా విరాళాలు అందించే కార్యక్రమమే

నా సేన కోసం... నా వంతు

ప్రజలకు అండగా ఉండే జనసేన కోసం

ఈ కార్యక్రమంలో భాగంగా జనసేన పార్టీ
బ్యాంక్ ఖాతాకు అనుసంధానం అయిన

PhonePe Paytm Google Pay UPI UNIFIED PAYMENTS INTERFACE

7288040505 (or) 7288040505@upi

ప్రక్రియ ద్వారా చాలా సులభంగా
రూ.10 నుండి పార్టీకి విరాళంగా అందించవచ్చు.

NOTE: Please furnish the details of the Donor
(PAN, Address) for tax exemption (U/s 80 GGC and 80 GGB)
to the mail Id: onlinedonations@janasenaparty.org

VOTE FOR GLASS /JANASENAPARTY

DOWNLOAD JANASENA ASTHRA
GET IT ON Google Play Download on the App Store

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 30 సెప్టెంబర్ 2022



బత్తుల ఆధ్వర్యంలో "నా సేన కోసం నా వంతు"

★ కొత్త వెలుగుబంద మరియు కొత్త తుంగపాడు గ్రామాల్లో "నా సేన కోసం నా వంతు"

శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, రాజానగరం మండలం కొత్త వెలుగుబంద గ్రామంలో ఏర్పాటు చేసిన నాసేన నావంతు కార్యక్రమానికి విచ్చేసిన రాజానగరం నియోజకవర్గ నాయకురాలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాసేన నావంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మికి కొత్త వెలుగుబంద ప్రజలు పుష్పాభిషేకాలతో ఘనస్వాగతం పలికారు. ప్రజాక్షేమం కోసం పాటుపడే పవన్ కళ్యాణ్ కి సంఘీభావం తెలిపే కార్యక్రమమే 'నా సేన కోసం నావంతు' కార్యక్రమం బత్తుల వెంకటలక్ష్మి జనసైనికులకి వివరించారు. అధికారంతో సంబంధం లేకుండా ప్రభుత్వం కన్నా ఎక్కువగా ప్రజలకోసం పాటుపడుతున్న పార్టీ జనసేన అని ఘంటాపథంగా తెలియజేసారు. చదువుకున్న యువత, విజ్ఞులు రాష్ట్ర శ్రేయస్సు కోసం జనసేన పార్టీకి మద్దతుగా నిలవాలని తెలియజేసారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకొచ్చే మహత్కార్యాన్ని తలపెట్టిన పవన్ కళ్యాణ్ కి మన వంతుగా సహకారం అందించే మార్గమే ఈ నాసేన నావంతు కార్యక్రమం అని ఆమె పేర్కొన్నారు. అనంతరం రాజానగరం మండలం, కొత్త తుంగపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన 'నాసేన కోసం నావంతు' కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమానికి రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకురాలు, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాసేన నావంతు కమిటీ కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మికి కొత్త తుంగపాడు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నాసేన కోసం నావంతు కమిటీ కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ దినదినాభివృద్ధి చెందుతున్న పార్టీని చూస్తుంటే చాలా ఆనందంగా ఉందని, జనసైనికులకి పార్టీ మీద ఉన్న అభిమానాన్ని 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమంలో చూపించినందుకు కొత్త తుంగపాడు జనసైనికులకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తోట అనిల్ వష్, ఇవ్వకల చిట్టిబాబు, మంచాల శ్రీను, చాట్ల వెంకటేష్, పెద్దిరెడ్డి శ్రీను, తూము రాముడు, తూము గోవిందు, దసరా సోమ్మాన, ప్రగడ సోమన్న, అల్లా లోవరాజు, జగదా పోసియ్య, ప్రగడ వీరబాబు, తూము గోవిందు, ముసమాళ్ళ తాతారావు, తోట శ్రీను, తోట అర్జున్, తోట యాసుబాబు, తోట వీరబాబు, తోట వెంకటేశ్వర్లు, తోట యాసురత్నం, ప్రగడ కిషోర్, ప్రగడ రాముడు, ప్రగడ గొల్లియ్య, గుగిల్లిపు శ్రీను, మారుకుర్తి సతీష్, మారుకుర్తి దుర్గాప్రసాద్, మారుకుర్తి భద్రం, బావురుశెట్టి వెంకటేష్, సుంకర సురేష్, నాగులపిల్లి వెంకటదుర్గ, అబ్బీరెడ్డి దుర్గాప్రసాద్, లొల్ల గణేష్, ముత్యం గోవిందు, కేతమల్ల వీరబాబు, తోట లక్ష్మణరావు, మంచాల రామకృష్ణ, దాసరి సతీష్, దాసరి బాబీ, ప్రగడ బాలాజీ, వల్లభశెట్టి రమణ, సొంద్రు ప్రకాశం, తూము వెంకటేషులు, ప్రగడ రాముడు తదితరులు పాల్గొన్నారు.

జనంకోసం జనసేన – మహా పాదయాత్ర 35వ రోజు



శతఘ్ని న్యూస్: రాజానగరం నియోజకవర్గం, జనంకోసం జనసేన – మహా పాదయాత్ర 35వ రోజులో భాగంగా... రాజానగరం నియోజకవర్గం రాజానగరం మండలం, కొత్త వెలుగుబంద గ్రామంలో ప్రజల ఆశీర్వాదంతో ముందుకు సాగింది. రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ, 'నా సేన కోసం నా వంతు' కమిటీ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, జనశ్రేణులు సంయుక్తంగా జనసేన పార్టీ విధి విధానాల ముద్రించిన కరపత్రాలు పంచుతూ, నిస్వార్థపరుడు, నీతి, నిజాయితీకి నిలువుటద్దంలా ఉండే ప్రజానాయకుడు పవన్ కళ్యాణ్ కి ఈసారి అవకాశం ఇవ్వాలని, చాప కింద నీరులా రాష్ట్రం నలుమూలల ప్రజాదరణతో రోజురోజుకీ బలపడుతున్న జనసేన పార్టీని, రాష్ట్రంలో రాజకీయ ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగడానికి ప్రజలు సహకరించాలని జనసేన ప్రభుత్వం వస్తే ప్రజలకు జరిగే మేలును, సమాజంలో వచ్చే మార్పును వివరిస్తూ, గ్రామంలో ప్రజల ఆదరణతో ఈ పాదయాత్ర ముందుకు సాగింది. జనసేన మహా పాదయాత్రలో తూర్పుగోనుగూడెం సర్పంచ్ గళ్ళ రంగా, చిట్టిప్రోలు సత్తిబాబు, కానవరం రామకృష్ణ, ముఖ్య నాయకులు పల్లకడియం జనసేన పార్టీ అధ్యక్షులు వేమవరపు వెంకటేశ్వర్లు, వేమవరపు సుబ్రహ్మణ్యం, బొర్రా చిన్ని బాబు, గెడ్డం శ్రీను, రొక్కల సుబ్బారావు, వి. సుబ్రహ్మణ్యం, రొక్కాల కిట్టయ్య, కస్తూరి బద్రి, బుర్ర గోపాలం, వేమవరపు యేసు, విజ్ఞ చంటి, వేమవరపు సుబ్రహ్మణ్యం, వెంకి శ్రీను, విజ్ఞ అబ్బాస్, వి.శ్రీను, తదితర నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

SRI TV

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 30 సెప్టెంబర్ 2022

అన్వర్ ను అంత గోప్యంగా ఎలా రిమాండ్ కు పంపారో సమాధానం చెప్పాలని జనసేన డిమాండ్

* ఈ కుట్రలో రాజకీయ నాయకులు, పోలీసు అధికారుల పాత్ర ఉందా ?
* పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారబట్టే.. ఈ కేసు మొత్తంలో గోప్యత పాటిస్తున్నారా ?
* నాలుగు సెల్ ఫోన్లు పెట్టుకుంటేనే ప్రెస్ మీట్లు పెట్టే పోలీసు వారు అన్వర్ కేసులో సీక్రెట్లు ఎవరిని కాపాడటం కోసం సమాధానం చెప్పాలి
* వీడియోలు విడుదల చేస్తున్నది ఎవరు ?
* ఈ కేసును డీల్ చేసిన ఇమ్రాన్ కు హైదరాబాద్ నయీంతో సంబంధాలు ఉన్నాయా?

శతఘ్ని న్యూస్: విజయవాడ, పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో విజయవాడ నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి మరియు పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పోతిన మహేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం కలిగించిన అస్లాం హత్య కేసును పోలీసులే తప్పుదోవ పట్టించారని, ఆనాడు అందరూ భార్య, ప్రియుడిపై అనుమానాలు వ్యక్తం చేసినా పోలీసులు ఎందుకు స్పందించలేదని, నేడు వాళ్లే స్వయంగా బయటకు వచ్చి చెబితే గానీ పోలీసులు పట్టుకోలేక పోయారని, ఇప్పటికీ అస్లాం హత్య కేసులో అనేక అనుమానాలు ఉన్నాయని, అన్వర్ విడుదల చేసిన వీడియోలో రెండు భాగాలు మాత్రమే బయటకు వచ్చాయని, అతని వీడియో మొత్తం ఎక్కడ ఉందని, ఎవరు విడుదల చేస్తున్నారని, పోలీసులు ఈ అంశంపై ఎందుకు దృష్టి సారించడం లేదని, అన్వర్, నసీమాలను అరెస్టు చేసిన పోలీసులు సైలెంట్ గా న్యాయమూర్తి ముందు పెట్టారని, రిమాండ్ తర్వాత పోలీసులు మీడియా సమావేశం ఎందుకు పెట్టలేదని, ఈ విషయంలో పోలీసులు గోప్యత పాటిస్తున్నారంటేనే ఈ కేసులో చాలా మంది పాత్ర ఉందని అర్థం అవుతుందని, ఈ కేసులో కోటి రూపాయల డబ్బులకు మొదటి నుంచి ఎంతో ప్రాధాన్యత ఉందని, ఈ కోటి రూపాయలు ఎవరెవరి చేతుల్లోకి వెళ్లాయి, ఎన్ని చేతులు మారాయి వివరాలు చెప్పాలని, పోలీసుశాఖలో పదవీ విరమణ చేసిన డీసీపీ బాబూరావు పేరు ఒక్కటే వినిపించిందని, మరి ఇతర పోలీసు అధికారుల పేర్లు బయటకు రాకూడదనే అక్కడితో వీడియో కట్ చేసి పంపారని, అన్వర్ చెబుతున్న ప్రకారం పోలీసులు డబ్బులు, అధికారానికి లొంగిపోయారా? అని అనుమానం ప్రజలందరితోపాటు మాకు కలుగుతుందన్నారు. ఫోరెన్సిక్ రిపోర్టు కూడా తప్పుగా ఇచ్చారంటే.. కేసు తప్పుదోవ పట్టించారనే కదా అని, ఈ కేసుపై పోలీసు కమిషనర్ స్వయంగా స్పందించి తదుపరి చర్యలు తీసుకోవాలని, వన్ టౌన్ పోలీసులపై నమ్మకం లేకే కదా..! టాస్క్ ఫోర్స్ పోలీస్ వారితో విచారణ చేయించారంటే పోలీస్ శాఖలో కొంతమందిపై నమ్మకం లేకనేనా అనే అనుమానం కలుగుతుందని, ఈ కేసులో రాజకీయ నాయకుల పాత్ర ఉందని అందరూ విశ్వసిస్తున్నారని అందుకే అత్యంత గోప్యంగా వారిని అరెస్టు చేసి రిమాండ్ కు పంపారని, అస్లాం హత్య విషయంలో ఆరోజు మంత్రిగా ఉన్న వెల్లంపల్లి శ్రీనివాసరావు ఎందుకు స్పందించలేదని అప్పుడే అడిగాం, 20రోజుల తర్వాత అస్లాం ఇద్దరు భార్యల వద్దకు ఒకేరోజు వెల్లంపల్లి శ్రీనివాస వెళ్లి పరామర్శించారంటే ఇరువురి దగ్గర పంచాయతీ చేసి లబ్ధి పొందాలని ప్రయత్నం ఇందులో స్పష్టంగా ఉందని, కేసు పక్కదారి పట్టించడానికి ఇలా చేశారని, నేడు హత్యగా నిర్ధారణ అయినా కూడా వెల్లంపల్లి శ్రీనివాస ఎందుకు మాట్లాడటం లేదు, నిందితుడు అన్వర్ తో వెల్లంపల్లి ఫోటోలు సోషల్ మీడియాలో కూడా వచ్చాయని, ఖమ్మంలో ఉండే ఇమ్రాన్ అనే వ్యక్తి ఈ కేసు మొత్తాన్ని హ్యాండిల్ చేశారని తెలుస్తుందని, హైదరాబాద్ లో నయీంతో ఈ ఇమ్రాన్ కు పరిచయాలు ఉన్నాయని చెబుతున్నారని, విజయవాడ నగర పోలీసులు వీటిపైకూడా విచారణ చేసి వాస్తవాలు వెల్లడించాలని, అస్లాం హత్య కేసుపై న్యాయం చేయాలని మొదటి జనసేన ఉద్యమం చేపట్టిందని, ఆ తర్వాత అన్ని పార్టీల వారు ముందుకు వచ్చి ఆందోళనలు చేశారని, ఎఫ్.ఐ.ఆర్ లో అనుమానాస్పద మృతిగా నమోదు చేస్తే.. హత్య కేసుగా మార్చాలని మేమే డిమాండ్ చేశాం, ఆనాడు పోలీసులు నన్ను పిలిచి హత్య అని ఎలా చెబుతావని విచారణ చేశారు. నన్ను ప్రశ్నలు అడిగిన పోలీసులు అన్వర్ ను అంత గోప్యంగా ఎలా రిమాండ్ కు పంపారో సమాధానం చెప్పాలని, ఈ కుట్రలో రాజకీయ నాయకులు, పోలీసు అధికారుల పాత్ర ఉందని, పెద్ద ఎత్తున డబ్బు చేతులు మారబట్టే ఈ కేసు మొత్తంలో గోప్యత పాటిస్తున్నారని, నాలుగు సెల్ ఫోన్లు పట్టుకుంటేనే ప్రెస్ మీట్లు పెట్టే పోలీసులు అన్వర్ కేసులో సీక్రెట్లు ఎవరిని కాపాడటం కోసం సమాధానం చెప్పాలన్నారు. జనసేన చేసిన పోరాటం, ప్రయాణం వల్ల నేడు అస్లాం కేసులో నిజాలు బయటికొచ్చాయని, ఈ కేసు విషయంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ కాంతిరాణా టాటా వాస్తవాలు బయటకు వెల్లడించి ప్రజలకు అన్ని విషయాలు సంపూర్ణంగా తెలియజేస్తారని నమ్ముతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు సయ్యద్ మోబినా, ఏజస్ షైక్ మరియు మీర్జా పాల్గొన్నారు.

జనసేన పార్టీ బలోపేతమే ధ్యేయంగా పితాని

పితాని ఆధ్వర్యంలో 'నా సేన కోసం నా వంతు'

పితాని సమక్షంలో జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: రాష్ట్ర జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ నా సేన కోసం నా వంతు కార్యక్రమంలో తాళ్లరేవు మండలం చింతాకుల వారి పాలెం మరియు ఉప్పంగల గ్రామంలో ఎస్సీ గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం అక్కడున్న ఎస్సీ గ్రామ పెద్దలతో మాట్లాడి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేస్తున్న మంచి కార్యక్రమాలను వారికి వివరించడం జరిగింది. వారందరూ జనసేన పార్టీకి అంకితభావంతో పనిచేస్తామని మాట ఇచ్చి స్వచ్ఛందంగా జనసేన పార్టీ గ్రామ ప్రెసిడెంట్ గుత్తాల బాలకృష్ణ ఆధ్వర్యంలో పితాని బాలకృష్ణ సమక్షంలో జనసేన పార్టీలో సుమారు 100 మందికి పైగా వైయస్సార్ పార్టీ టిడిపి పార్టీల నుండి జనసేనపార్టీలో చేరడం జరిగింది. వారికి ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పితాని బాలకృష్ణ జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మల్కావెంకట్రావు మడికి కాంతి కుమార్, తడాల చిన్నబాబు, దాడల శ్రీనివాసరావు, మడికి లోవరాజు, మడికి శేషారావు, మడికి బాలకృష్ణ, గుత్తాల లవకుమార్, పాము రాజు, కోరుకొండ భైరవమూర్తి, కోరుకొండ దుర్గారావు, కోరుకొండ సిద్ధార్థ, పాము హరి, మడికి వీరబ్రహ్మం సుమారు 100 పైగా చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇతను బాలకృష్ణ వెంట మండల అధ్యక్షులు అత్తిలి బాబూరావు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గుద్ద జమ్మి, ఉభయగోదావరి జిల్లాల మహిళా ప్రెసిడెంట్ ముత్యాల జయలక్ష్మి, ముత్యాల బోసు, పంపన సూరిబాబు, టేకుమూడి త్రిమూర్తులు, చింతాకుల ఈశ్వరరావు, పి జయరాజ్, జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 30 సెప్టెంబర్ 2022



ప్రజల కోసం పోరాడుతున్న జనసేన నాయకుల అరెస్ట్ చెయ్యడం ఎంతవరకు న్యాయం?

* ఆరోగ్య కేంద్రంలో సమస్యలపై శాంతియుత నిరసన
* ఒక రోజు దీక్ష చేపట్టిన జనసేన
* అడ్డుకుని, జనసేన నేతల్ని అదుపులోకి తీసుకున్న పోలీసులు
* పోలీసుల తీరుని తప్పుబడుతున్న జనసేన నాయకులు
* వైసీపీ హయాంలో ప్రజలు సమస్యలు చెప్పుకునే హక్కు కోల్పోయారని విమర్శ

శతఘ్ని న్యూస్: కృష్ణాజిల్లా, బంటుమిల్లి– వైసీపీ ప్రభుత్వ పాలనలో ప్రజలు సమస్యలు చెప్పుకునే హక్కు కోల్పోయారని, ప్రతిపక్షాలు ప్రజల పక్షాన పోరాటం చేసే హక్కు లేకుండా చేశారని జనసేన పార్టీ నాయకులు శ్రీ యడ్లపల్లి రామ్ సుధీర్ మండిపడ్డారు. ప్రజా సమస్యల మీద శాంతియుతంగా నిరసన తెలిపే ప్రయత్నం చేస్తే అరెస్టులు చేయడం ఏంటని నిలదీశారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉందని, ఆ హక్కును కాలరాస్తున్నారని అన్నారు. గురువారం పెడన నియోజకవర్గం చినపాండ్రాక ఆరోగ్య కేంద్రంలో సౌకర్యాలు కల్పించాలంటూ బంటుమిల్లిలో ఒక రోజు నిరసన దీక్ష చేపట్టారు. దీక్షకు అనుమతి లేదు అంటూ పోలీసులు శ్రీ రామ్ సుధీర్ తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలను అరెస్టు చేశారు. పోలీసులే స్వయంగా దీక్షా శిబిరాన్ని తొలగించారు. స్థానిక ఎస్సై దగ్గరుండి మరీ ఈ మొత్తం తంతు నడిపించారు. స్టేషన్ నుంచి విడుదల అయిన అనంతరం శ్రీ రామ్ సుధీర్ మాట్లాడుతూ...

చినపాండ్రాక ఆరోగ్య కేంద్రంలో కనీస వసతులు లేవు.. సరిపడ వైద్య సిబ్బంది లేదు. అత్యవసర వైద్యం అందుబాటులో లేదు. రెండు మండలాల ప్రజల కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పాలకుల కళ్లు తెరిపించే ప్రయత్నంలో భాగంగా జనసేన పార్టీ తరఫున శాంతియుత నిరసనకు అనుమతి కోరడం జరిగింది. రెండు రోజుల క్రితం కార్యక్రమానికి అనుమతి ఉందని చెప్పిన పోలీసులు., ఒక్కసారిగా మాట మార్చారు. ఈ ఉదయం కార్యక్రమం అనగా బుధవారం సాయంత్రం అనుమతి లేదు అని చెప్పడం వెనుక ఆంతర్యం ఏంటో పోలీసులే చెప్పాలి. ఎవరి ఒత్తిడులు పని చేశాయో సమాధానం చెప్పాలని జనసేన పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం.

ముఖ్యమంత్రి పర్యటనలో కాళ్లు గడ్డాలు పట్టుకుని నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తెచ్చామని మంత్రి శ్రీ జోగి రమేష్ చెప్పారుగా. ఇప్పుడు కూడా ఆయన వద్దకు వెళ్ళి ఏదో ఒకటి పట్టుకుని చినపాండ్రాక ఆసుపత్రిలో వసతులు కల్పించాలి. ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా మార్చాలని డిమాండ్ చేస్తున్నాం. వెంటనే అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తేవాలి. ప్రజల ప్రాణాలు కాపాడాలి. ఓటు వేసిన ప్రజలను శ్రీ జోగి రమేష్ అడ్డంగా మోసం చేశారు. ఇంకోసారి ఏ ముఖం పెట్టుకుని ఓటు అడుగుతారో చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మండల జనసేన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రమాద బాధితులను పరామర్శించిన పితాని బాలకృష్ణ

శతఘ్ని న్యూస్: ముమ్మిడివరం, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు మరియు ముమ్మిడివరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ పితాని బాలకృష్ణ 'నా సేన కోసం కోసం నా వంతు' కార్యక్రమం పర్యటనలో భాగంగా ఐ పోలవరం మండలం, పాత ఇంజరం గ్రామంలో ఇటీవల వేరువేరు రోడ్డు ప్రమాదాలలో గాయపడిన పెన్నాడ శ్రీను మరియు మంగ పద్మలను పరామర్శించి వారికి మనోధైర్యాన్నివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

అమరావతి రైతులకు సంఘీభావం తెలిపిన దెందులూరు జనసేన

శతఘ్ని న్యూస్: దెందులూరు, ఆంధ్రప్రదేశ్ కి రాజధానిగా అమరావతినే కొనసాగించాలి అని కోరుతూ రాజధాని కోసం భూములు ఇచ్చిన అమరావతి రైతులు "అమరావతి నుంచి అరసవల్లి" వరకు చేస్తున్న మహా పాదయాత్రలో భాగంగా గురువారం దెందులూరు నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న సందర్భంగా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు దెందులూరు నియోజకవర్గ జనసేన పార్టీ తరపున పాదయాత్రలో పాల్గొని వారికి మద్దతు తెలియజేయడం జరిగింది. ఈ పాదయాత్రలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.ఘంటసాల వెంకటలక్ష్మి, మత్స్యకార వికాస విభాగం రాష్ట్ర వైస్ చైర్మన్ మోరు వెంకట నాగరాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఇళ్ళ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి ముత్యాల రాజేష్, జిల్లా సంయుక్త కార్యదర్శి కలపాల ప్రేమ్ కుమార్ జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు బొడ్డు గిరిబాబు, జనసేన నాయకులు కొఠారి అదిశేషు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

శుక్రవారం, 30 సెప్టెంబర్ 2022

విజయనగరంలో జనంలోకి జనసేన కార్యక్రమం

దోడి, కార్మికుల, కూలీల, ఉసురుతగలడం ఖాయం

జనసేనపార్టీ నాయకులు ఆదాడ మోహనరావు

శతఘ్ని న్యూస్: పేవిజయనగరం, జనంలోకి జనసేన కార్యక్రమాన్ని పార్టీ సీనియర్ నాయకులు ఆదాడ మోహనరావు మరియు విజయనగరం జిల్లా చిరంజీవి యువత అధ్యక్షులు, పార్టీ నాయకులు త్యాడ రామకృష్ణారావు (బాలు) గురువారం కంటోన్మెంట్ గణేష్ కోవెల కూడలిలో నిర్వచించారు. ముందుగా భవన నిర్మాణ కార్మికులకు పవన్ కళ్యాణ్ రాష్ట్రంలో ప్రజలపక్షాన నిలబడి చేస్తున్న ప్రజాసేవ వివరాలతో కూడిన కరపత్రాలు, జగన్ పాలనలో ప్రజలు పడుతున్న కష్టాలతో కూడియున్న కరపత్రాలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా నాయకులు ఆదాడ మోహనరావు మాట్లాడుతూ ఒక్క అవకాశం అని జగన్ రెడ్డి అందలమెక్కి రాష్ట్రాన్ని అతలాకుతలం చేసి రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజానీకానికి రోడ్డున పడేసారాని, ఆఖరికి కూలీలకు, భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి లేక, ఉత్తరాంధ్ర నుంచి పొరుగురాష్ట్రాలకు వలసలు వెళ్లిపోతున్నారని, ఖచ్చితంగా రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల ఉసురు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి తగులుతుందని దుయ్యబట్టారు. గతప్రభుత్వాల పనితీరును చూసారు గనుక, ఓడిపోయినా నిత్యం ప్రజల్లో ఉంటూ, ప్రకలపక్షాన నిలబడి అన్నివిధాల సహాయం చేస్తున్న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కు ఈసారి అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, పార్టీ యువ నాయకులు లోపింటి కళ్యాణ్, సీరకుమార్, పత్రి సాయి, బంగార్రాజు, భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

శివదత్ బోడపాటి చేతుల మీదుగా మెన్స్ వేర్ షాప్ ప్రారంభోత్సవం

శతఘ్ని న్యూస్: పాయకరావుపేట, అడ్డురోడ్డు – తిమ్మాపురం దగ్గర "ఆరెంజ్ గార్మెంట్స్" మెన్స్ వేర్ షాప్ జనసేన పార్టీ స్టేట్ సెక్రెటరీ శివదత్ బోడపాటి చేతులమీదుగా ప్రారంభోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఎంపిటిసి మాధవ, పార్టీ రాష్ట్ర మత్స్యకార కార్యవర్గ సభ్యుడు సంజీవరావు, సత్తిబాబు, బంగార్రాజు, సత్తిరాజు, చినబాబు, నూకరాజు, బాబురావు మాస్టారు, శివ, రాజు, లోవరాజు, కురందాసు అప్పలరాజు, కోసూరి రాజు, పిక్కి స్వామి, రాజు బంగారి, మంగబాబు, కొడవటిపూడి శ్రీను, సాయి, మరియు ఎస్ రాయవరం మండల నాయకులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 30 సెప్టెంబర్ 2022

భూమి కోల్పోయిన రైతులకు నష్టరిహారాన్ని తక్షణమే చెల్లించాలి

పోలవరం ప్రాజెక్టు కాలువ వలన భూమి కోల్పోయిన రైతులకు ఎకరాకు 40 లక్షలు నష్టరిహారాన్ని చెల్లించాలి

తోటపల్లి నీరు తక్షణమే విడుదల చేసి చీపురుపల్లి, నెల్లిమర్ల నియోజకవర్గ రైతులను ఆదుకోవాలి

రైతులకు న్యాయం జరిగే వరకు జనసేన తరుపున పోరాటం చేస్తామని తెలిపిన నాయకులు ఆదాడ మోహనరావు, దంతులూరి రామచంద్రరాజు

శతఘ్ని న్యూస్: చీపురుపల్లి నియోజకవర్గం, గుర్ల మండలంలో కొండగండ్రెడు, ముద్దాడ పేట, పల్ల పేట, పతిగిరి గిట్లలో, పోలవరం ప్రాజెక్టు సుజలధార కాలువ వలన భూమి సుమారు 180 ఏకరాల భూమిని రైతులు కోల్పోయి, ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించకుండా, రైతులు కష్టాల్లో ఉండగా... రైతులకు అండగా నిలుస్తామని గురువారం ఉదయం ఆయా గ్రామాల్లో జనసేన పార్టీ నాయకులు దంతులూరి రామచంద్ర రాజు, ఆదాడ మోహనరావు, వంక నరసింగరావు రైతులతో సమావేశాలు నిర్వహించి, రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం చెల్లించే వరకు జనసేన అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భగా నాయకులు రామచంద్రరాజు, ఆదాడ మోహనరావు మాట్లాడుతూ సుజలధార కాలువ ద్వారా భూమి కోల్పోయిన రైతులకు ఏకరాకు 40 లక్షలు నష్టరిహారాన్ని ఇవ్వాలని, అలాగే తోటపల్లి నీరును తక్షణమే విడుదల చేసి, చీపురుపల్లి, నెల్లిమర్ల నియోజకవర్గం రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. రైతులకు నష్టపరిహారం చెల్లించి, రైతులకు న్యాయం జరిగేవరకు జనసేన తరుపున పోరాటం చేస్తామని తెలిపారు.

గాజువాకలో 'నా సేన కోసం నా వంతు'

శతఘ్ని న్యూస్: గాజువాక నియోజకవర్గం, జనసేన అధినేత పిలుపుమేరకు పార్టీని బలోపేతం చేసేందుకు జనసేన పార్టీ ప్రతిష్టాత్మంగా ప్రారంభించిన 'నా సేన కోసం నా వంతు' కార్యక్రమంలో భాగంగా నాసేన కోసం నా వంతు అవగాహనా కార్యక్రమం జివి ఎమ్ సి 85వవార్డులో చేరిన శనివాడ కాలనీలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు మరియు జి.వి.ఎమ్.సి 85వ వార్డు ఇంచార్జ్ గవర సోమశేఖర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ జనసేన సీనియర్ నాయకులు, జనసైనికులు, అందరూ ఎంతో ఉత్సాహంతో ముందరకు వచ్చి, గ్రామస్తులను కూడా చైతన్యపరిచి క్రౌడ్ ఫండింగ్ యొక్క ఆవశ్యకతను తెలియజేసి, ఎక్కువమందిని పార్టీలో భాగస్వామ్యం చేసి పార్టీకి విరివిగా తమ శక్తి కొలది విరాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు, జనసైనికులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితునికి ఆర్థికసాయమందించిన జనసేన

శతఘ్ని న్యూస్: అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురం, అమలాపురం మండలం నల్లమిల్లి గ్రామానికి చెందిన జనసైనికుడు గోకరకొండ ఆనంద్ క్యాన్సర్ తో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జనసేన నాయకులు మెండా శ్రీకాంత్, అమలాపురం రూరల్ మండల జనసేన అధ్యక్షులు లింగోలు పండు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిమిత్తం 10,000 వేల రూపాయలు ఆనంద్ కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కిరణ్ వేమవరప్పాడు ఉపసర్పంచ్ వాకపల్లి వెంకటేశ్వరావు, జనుపల్లి ఎంపిటిసి సభ్యులు పోలిశెట్టి చిన్ని, నల్లా వెంకటేశ్వరావు, అల్లాడ రవి, నల్లా సత్తిబాబు, గొకరకొండ కుమార్, కురచా శ్రీను తదితరులు పాల్గొన్నారు. మొత్తం ఇన్ఫెక్షన్స్ ఆపరేషన్ నిమిత్తం 45 వేలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలియజేయగా ఇప్పుడు 10,000 అందజేయగా మిగిలిన మొత్తాన్ని పార్టీ నాయకులతో మాట్లాడి ఆపరేషన్ సమయానికి అందజేస్తామని లింగోలు పండు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

ఆత్మకూరులో పవనన్న ప్రజాబాట 18వ రోజు

శతఘ్ని న్యూస్: ఆత్మకూరు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రి చేయాలన్న దృఢ సంకల్పంతో, ప్రజల ఆశీర్వాదంతో కొనసాగుతున్న పవనన్న ప్రజాబాట కార్యక్రమం, గురువారం 18వ రోజుకు చేరుకుంది. పవనన్న ప్రజాబాట కార్యక్రమంలో భాగంగా గురువారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని నెల్లూరు పాలెం బీసీ కాలనీలో పర్యటించి అక్కడి ప్రజల ఇబ్బందులను తెలుసుకొని వాటిని తీర్చడానికి జనసేన పార్టీ తరపున తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్ భరోసా ఇవ్వడం జరిగింది. మున్సిపాలిటీగా రూపాంతరం చెంది పుష్కరకాలము గడిచినప్పటికీ, నేటికీ మున్సిపల్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని, ప్రజలు కనీస సౌకర్యాలు లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఈ సందర్భంగా శ్రీధర్ తెలిపారు. సకల సౌకర్యాలతో, ఆత్మకూరు మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలంటే ప్రజలందరూ జనసేన పార్టీకి ఓటు వేసి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ని ముఖ్యమంత్రిని చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు జనసేన పార్టీ నాయకులు చంద్ర, వంశీ, సురేష్, పవన్, తిరుమల, నాగరాజు, అనిల్, భాను కిరణ్, హజరత్ తదితరులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 30 సెప్టెంబర్ 2022

మార్కాపురం పట్టణ జనసేన అధ్యక్షులు కుమార్తె వివాహానికి హాజరైన ఇమ్మడి కాశీనాథ్

శతఘ్ని న్యూస్: ప్రకాశం జిల్లా, మార్కాపురం పట్టణము కొండేపల్లి రోడ్ వేంకటేశ్వర కళ్యాణ మండపం నందు జనసేన పార్టీ మార్కాపురం పట్టణ అధ్యక్షులు డాక్టర్ ఇమామ్ సాహెబ్ కుమార్తె వివాహానికి హాజరై వధూవరువులను ఆశీర్వదించిన జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: పాలకొండ, గురువారం జరిగిన ఎస్.ఎల్. ఆర్ మిల్లి సమీపంలో రాజాం టు పాలకొండ ప్రధాన రహదారి నుంచి వస్తున్న ఆటో బోల్తా పడింది. అందులో ప్రయాణించిన బొడ్డవలస గ్రామానికి చెందిన నలుగురు మహిళలు గాయాలు పాలయ్యారు. పాలకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గర్భాన సత్తిబాబు ఆదేశాల మేరకు వారిని పాలకొండ ఏరియా ఆసుపత్రిలో జనసేన నాయకులు సతివాడ వెంకటరమణ, డొంపాక సాయి కుమార్ పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం వారికి ఉచిత వైద్యంతో పాటు, ఆర్థిక సహాయం ప్రకటించాలని కోరారు.

గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన పదవరోజు

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ

శతఘ్ని న్యూస్: పార్వతీపురం మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం వీరఘట్టం మండలం, బొడ్లపాడు గ్రామంలో జనసేన పార్టీ ఆధ్వర్యంలో గిరిసేన జనసేన – జనం వద్దకు జనసేన కార్యక్రమంలో భాగంగా పదవ రోజు బొడ్లపాడు గ్రామంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యుడు అన్ను రామకృష్ణ కుమార్తె అన్ను చరణ్య పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన జానీ, మత్స పుండరీకం, కర్ణేన సాయిపవన్ లు విద్యార్థులకు పేడ్స్, బుక్స్, పెన్సిల్స్ పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన జానీ మాట్లాడుతూ ఇటువంటి విద్యార్థులు భవిష్యత్ బాగుండాలని, విద్యార్థి దశ నుండే, ప్రశ్నించే తత్వం, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని కోరారు. మీ బంగారు భవిష్యత్తు కోసం జనసేన పార్టీని పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. మత్స పుండరీకం మాట్లాడుతూ...నేటి బాలలే రేపటి పౌరులు అన్నమాటకు తగ్గట్టుగా విద్యార్థులు బాగా చదువుకోవడం, వివిధ క్రీడలు ఆడాలి, తెలియని నేర్చుకోవాలి, విద్యార్థిగా మీ మీ బాధ్యతలు సరిగ్గా నిర్వహించాలి అప్పుడే ఉత్తమ పౌరులుగా గుర్తించబడతారు. పవన్ కళ్యాణ్ ఎంతో మంది అనాధ పిల్లలను, నిరుపేదలను అదుకుంటున్నారని తెలిపారు. కర్ణేన సాయి పవన్ మాట్లాడుతూ నేటి యువత, విద్యార్థులు పవన్ కళ్యాణ్ ని ఆదర్శంగా తీసుకుని వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కష్టాల్లో ఉన్న వారిని జనసేన పార్టీ తరుపున అదుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొడ్లపాడు గ్రామ యువత, వీరమహిళలు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

జనసైనికుని కుటుంబానికి 4 లక్షల చెక్కు అందజేసిన వర్రే హనుమాన్ ప్రసాద్

శతఘ్ని న్యూస్: కైకలూరు, ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించిన కైకలూరు నియోజకవర్గ జనసైనికులు బత్తుల ప్రవీణ్ కుటుంబానికి 4 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించిన కైకలూరు నియోజకవర్గ జనసేన నాయకులు వర్రే హనుమాన్ ప్రసాద్. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.

అంబకండి గ్రామంలో పర్యటించిన ఎన్ని రాజు

కిడ్నీ వ్యాధిగ్రస్తుల గురించి అధికారుల దృష్టికి తీసుకువెళ్తానని హామి

శతఘ్ని న్యూస్: రాజాం నియోజకవర్గం, రేగడి మండలం అంబకండి గ్రామంలో కిడ్నీ వ్యాధి తీవ్రంగా ఉందని తెలుసుకొని రాజాం నియోజకవర్గ జనసేన నాయకులు ఎన్ని రాజు ఆ గ్రామానికి వెళ్లి వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. గ్రామస్తులు చెప్పిన వివరాల ప్రకారం గ్రామంలో త్రాగునీరు కలుషితమవుతుందని, తద్వారా చాలామందికి కిడ్నీ వ్యాధి వస్తుందని ఆ గ్రామంలో డయాలసిస్ చేయించుకుంటున్న వ్యక్తులు ఐదుగురు, అలాగే మందులు వాడుతున్న వ్యాధిగ్రస్తులు 30 మంది వరకు ఉంటారని తెలియజేయడం జరిగింది. ఈ విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఎన్ని రాజు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎన్ని రాజుతో పాటు రేగిడి మండల జనసైనికులు పాల్గొనడం జరిగింది.

వెంకటరమణని పరామర్శించిన కందుల దుర్గేష్

శతఘ్ని న్యూస్: తుని నియోజవర్గం, గత నెల రోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న జనసేన పార్టీ తుని మండల అధ్యక్షులు ధారకొండ రమణని పరామర్శించడానికి గురువారం ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కందుల దుర్గేష్ వర్షాన్ని సైతం లెక్క చేయకుండా తుని నియోజకవర్గం వెళ్ళి, అలాగే వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పి అన్నివేళలా పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది. త్వరగా కోలుకుని తిరిగి పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని ధారకొండ రమణకి చెప్పి ఆయనలో నూతన ఉత్సాహం నింపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వంగలపూడి నాగేంద్ర జిల్లా సంయుక్త కార్యదర్శి పలివెల లోవరాజు, బోనం చినబాబు, లట్టాలా నాగేశ్వరావు, అద్దేపల్లి బాలాజీ, తేనే నాగశేషు, చోడిశెట్టి భాస్కర్, కర్రి ప్రసన్న, గెడ్డమూరి సురేష్, వంగలపూడి వంశీ, గట్టెం నాగబాబు, రచపోతుల అశోక్, కంకిపాటి లోవరాజు, పమ్మి సాయి, బొప్పన రాంబాబు, నల్లాల దుర్గ ప్రసాద్ మరియు తుని జనసైనికులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 30 సెప్టెంబర్ 2022



రుద్రవరం జనసేనలో చేరికలు

శతఘ్ని న్యూస్: ఆళ్ళగడ్డ నియోజకవర్గం, రుద్రవరం మండలంలో జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు, ఆశయాలు నచ్చి తెలుగు పేట కాలనీకి చెందిన వైసీపీ పార్టీకి చెందిన 100 కుటుంబాలు ఆళ్ళగడ్డ జనసేన నాయకులు మైలేరి మల్లయ్య సమక్షంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సరేంద్ర యాదవ్, నయమత్ ఖాన్, కుమ్మరి నాగేంద్ర, గుర్రప్ప, వెంకటసుబ్బయ్య, ఆంజనేయులు, బ్రహ్మేంద్ర కుమార్, కేశవ, ప్రసాద్, శ్రీను, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బంటుమిల్లిలో జనసైనికుల అరెస్టు అప్రజాస్వామ్యం

శతఘ్ని న్యూస్: పెడన నియోజవర్గంలోని శివారు ప్రాంతాలైన కృత్తివెన్ను, బంటుమిల్లి మండలల వైద్య అవసరాల కోసం చిన్నపాండ్రాకులో 30 పడుకుల ఆసుపత్రిని గత ప్రభుత్వ హయాంలో నిర్మించడం జరిగింది. ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు సరిగా లేనందున మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలంటూ బంటుమిల్లిలో జనసైనికులు నిరసన దీక్షలు చేపట్టారు. బంటుమిల్లి పోలీస్ స్టేషన్ పోలీసులు మా జనసైనికుల దీక్షను భంగం చేసి వారిని అరెస్టు చేయడం జరిగింది. ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన దీక్ష చేస్తున్న జన సైనికులను అరెస్టు చేయడాన్ని పెడన నియోజవర్గ జనసేన పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం. అరెస్టు చేసిన మా జనసైనికులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. చిన్న పాండ్రాక ఆసుపత్రి పూర్తిస్థాయి అందుబాటులోకి రాలేదు. వైద్య సిబ్బంది కొరత వలన ప్రజలు తమకు అవసరమైన వైద్య సేవలను పొందలేకపోతున్నారు. కృత్తివెన్ను మరియు బంటుమిల్లి మండలంలోని ప్రజలు తమ వైద్య అవసరాల కోసం సుమారు 30 నుంచి 40 కిలోమీటర్ల దూరంలో ఉన్న మచిలీపట్నం, గుడివాడ, భీమవరం వెళుతున్నారు. ఒక్కొక్కసారి సకాలంలో వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్న సంఘటనలు ఎన్నో ఉన్నాయి. వైసిపి ప్రభుత్వం వచ్చాక ప్రజా ఆరోగ్యాన్ని, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారు. సంబంధిత వైద్యాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి చిన్న పాండ్రాక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సౌకర్యాలు మెరుగుపరిచే విధంగా చర్యలు చేపట్టాలని జనసేన పార్టీని విజ్ఞప్తి చేస్తున్నాం.

వైసీపీ ప్రభుత్వంలో ప్రజలు సమస్యలు చెప్పుకునే హక్కు కోల్పోయారు

★ ఆగ్రహం వ్యక్తం చేసిన యడ్లపల్లి రామ్ సుధీర్
★ ప్రజల సమస్యలు చెప్పుకోవడానికి పర్మిషన్లు కావాలా?
★ సీఎం భారీ సభలు పెట్టి బటన్లు నొక్కడానికి మాత్రం అవసరం లేదు.
★ మంత్రులు, ఎమ్మెల్యేల కార్యక్రమాలకు అవసరం లేదు.
★ అధికారులే జనాన్ని తరలిస్తారు
★ జనం సమస్యలు చెప్పుకుంటామంటే అదే అధికారులతో అడ్డుకుంటారు
★ పెడన నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం ప్రభుత్వానికి పట్టడం లేదు
★ చినపాండ్రాక అరోగ్య కేంద్రంలో సౌకర్యాలు మెరుగు పర్చాలి
★ రెండు మండలాల ప్రజల ప్రాణాలు మంత్రి గాలికొదిలేశారు
★ మంత్రి జోగి రమేష్ పెడన ప్రజలకు చేసిందెంటో చెప్పాలి
★ 80 వేల మందికి ఇదా ఆసుపత్రి
★ హెల్త్ యూనివర్సిటీకి పేరు మారిస్తే సరిపోదు... ప్రజల హెల్త్ బాధ్యత తీసుకోవాలి
★ జనసేన నిరసన దీక్ష భగ్నం చేసిన పోలీసులు
★ సమస్య పరిష్కారం అయ్యేవరకు జనసేన పోరాడుతుంది.

.

పెడన, బంటుమిల్లి, ఎనిమిదేళ్లు ఎమ్మెల్యేగా చేస్తున్న మంత్రి జోగి రమేష్ చిన పాండ్రాక ఆసుపత్రిని పట్టించుకోలేదు అని పెడన నియోజకవర్గ జనసేన నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్ ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. గురువారం బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలకు అనుసంధానంగా ఉన్న చిన పాండ్రాక ఆసుపత్రిని అప్ గ్రేడేషన్ చేయాలంటూ జనసేన పార్టీ ఆధ్వర్యంలో బంటుమిల్లి బస్టాండ్ ముందు ఒకరోజు నిరాహార దీక్ష చేపట్టారు. పెడన నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు యడ్లపల్లి రామ్ సుదీర్ నేతృత్వంలో చేపట్టిన నిరాహార దీక్షను పోలీసులు భగ్నం చేశారు. దీక్ష చేస్తున్న రామ్ సుధీర్ తో పాటు జనసేన నాయకులను అదుపులో తీసుకుని పోలీస్ స్టేషన్ తరలించారు. అనంతరం వారిని విడుదల చేయగా స్థానిక అంబేద్కర్ సెంటర్ ముందు జనసేన నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్ సుధీర్ మాట్లాడుతూ బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాలతోపాటు పరిసర ప్రాంత వాసులైన సుమారు 80,000 మందికి అవసరమైన చిన పాండ్రాక ఆసుపత్రిని మంత్రి జోగి రమేష్ నిర్వీర్యం చేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం సుమారు నాలుగు కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి 30 పడకల ఆసుపత్రిగా భవన నిర్మాణం చేస్తే ఈ ప్రభుత్వం ఇప్పటివరకు ఇక్కడ వైద్య సేవలు అందించడంలో పూర్తిగా విఫలమయింది అన్నారు. ఆస్పత్రి ప్రారంభమైతే అయింది గానీ సేవలు మాత్రం లేవన్నారు. ఎన్నికల్లో జిల్లాలో తీర ప్రాంతమైన పెడనకు వంద పడకల ఆసుపత్రి తీసుకొస్తానని హామీ ఇచ్చిన మంత్రి జోగి రమేష్ ఇబ్రహీంపట్నంలో ఉండటం తప్ప ఇక్కడ ప్రజలు సమస్యలు పట్టడం లేదన్నారు. కనీసం ప్రజలు సమస్యలు చెప్పుకుందాం అన్న పోలీసులు చేత, అధికారులు చేత అణిచివేస్తున్నారు. ఇటీవల సరైన సమయంలో వైద్యం అందక ఒక గర్భిణీకి బిడ్డ చనిపోగా, చాలామందికి పాముకాటుకు వైద్యం అంతక చనిపోయిన దాఖలాలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా మంత్రి జోగి రమేష్ జిల్లా శివారు ప్రాంతమైన ఈ ప్రాంత వాసులకు కార్పొరేట్ ఆసుపత్రి మాదిరిగా వైద్యం అందించాలని, లేనిపక్షంలో వచ్చే జనసేన ప్రభుత్వంలోనే ఇక్కడ ప్రజలకు మెరుగైన కార్పొరేట్ మాదిరి ప్రభుత్వ వైద్యం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన బంటుమిల్లి మండలం అధ్యక్షులు ర్యాలీ సత్యనారాయణ, పుప్పాల రంగారావు, చీటికీనేని రవి తేజ, గొట్రూ రవి కిరణ్, మారుబోయిన సుబ్బు, పయ్యావుల నాగంజనేయులు, శ్రీనివాస్, పాశం నాగమల్లేశ్వరావు, పసుపులేటి నరేష్, కొప్పినేటి శివమణి, నరేష్, లక్ష్మి నారాయణ, పిన్నేంటి రాంబాబు, బత్తుల సాంబశివరావు, వల్లరాపు బాబీ, మోచర్ల శర్మ, కొప్పినేటి బాబీ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

శుక్రవారం, 30 సెప్టెంబర్ 2022



DOWNLOAD

JANASENA ASTHRA

(For Kriya Members)



JANASENA

GET IT ON Google Play

Download on the App Store

Regards Janasena Party IT Department

/JSPShatagniTeam